

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news








PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 5 సంచిక : 71 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | శనివారం 08-08-2026 |
|---|---|---|---|---|---|


# బీసీల రుణం...
# తీర్చుకుంటాం..!!

దేశం గర్వించే కళ..
చేనేత కళ...

**ఎన్డీయే ప్రభుత్వం బీసీలకు రుణపడి ఉంది..**

## మన రాష్ట్రం ఇలాంటి కళలకు నిలయం..

- మన నేత కార్మికులు అగ్గిపెట్టెలో పట్టే చీర తయారు చేశారు
- “చీరాల కర్చీఫ్‌లు ఒకప్పుడు విదేశాలకు ఎగుమతి చేసేవారు
- చీరాలను ఒకప్పుడు మినీ ముంబయి అనేవారు..
- 1.27లక్షల మంది ఈ రంగంపైనే ఆధారపడ్డారు
- పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా.. తెదేపాకే ఓటు వేశారు
- సబ్సిడీపై చేనేతలకు విద్యుత్ ఇస్తామన్నాం.. మాట నిలబెట్టుకున్నాం
- చేనేతలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తున్నాం..రూ.25వేలు ఇస్తున్నాం..
- సంజీవని పేరుతో రూ.2.50లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నాం..
- ఎవరికీ ఇబ్బంది లేని పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చాం..
- రెండేళ్లలో మీ నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం..: సీఎం చంద్రబాబు



**చీరాల:** దేశం గర్వించే కళ.. చేనేత కళ అని, మన రాష్ట్రం ఇలాంటి కళలకు నిలయమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. మన నేత కార్మికులు అగ్గిపెట్టెలో పట్టే చీర తయారు చేశారని గుర్తు చేశారు. “చీరాల కర్చీఫ్‌లు ఒకప్పుడు విదేశాలకు ఎగుమతి చేసేవారు. చీరాలను ఒకప్పుడు మినీ ముంబయి అనేవారు. అనేక చేనేత ఉత్పత్తులకు గుర్తింపు తీసుకొచ్చారు. 1.27లక్షల మంది ఈ రంగంపైనే ఆధారపడ్డారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. నేత కార్మికులు తెదేపాకే ఓటు వేశారు. సబ్సిడీపై చేనేతలకు విద్యుత్ ఇస్తామన్నాం.. మాట నిలబెట్టుకున్నాం. చేనేతలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తున్నాం. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం. చేనేతలకు రూ.25వేలు ఇస్తున్నాం. అన్ని వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చాం. ఎన్డీయే ప్రభుత్వం బీసీలకు రుణపడి ఉంది.. తప్పకుండా మీ రుణం తీర్చుకుంటాం. సంజీవని పేరుతో రూ.2.50లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నాం. ఎవరికీ ఇబ్బంది లేని పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చాం. రెండేళ్లలో మీ నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం” అని సీఎం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సవిత, గొట్టిపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# భారత్ మాస్టర్ ప్లాన్..!!

**చైనా, పాకిస్థాన్‌లకు చెక్ పెట్టేందుకు రఫేల్ జెట్లతో భారీ వ్యూహం..**

**రూ.3.25 లక్షల కోట్ల విలువైన మెగా ఒప్పందం**

**114 కొత్త రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు ఫ్రాన్స్‌కు చెందిన డసాల్ట్ ఏవియేషన్ ప్రతిపాదన సమర్పించింది**

**చైనా, పాకిస్థాన్‌ల నుంచి పెరుగుతున్న భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత్ భారీ రక్షణ వ్యూహానికి శ్రీకారం చుట్టింది. రూ.3.25 లక్షల కోట్ల విలువైన మెగా ఒప్పందం ద్వారా 114 కొత్త రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు ఫ్రాన్స్‌కు చెందిన డసాల్ట్ ఏవియేషన్ ప్రతిపాదన సమర్పించింది. ఇప్పటికే ఉన్న రఫేల్ జెట్లు, నావికాదళం కోసం రానున్న రఫేల్-ఎం విమానాలతో కలిపి భవిష్యత్తులో భారత త్రివిధ దళాల వద్ద 200కుపైగా రఫేల్ యుద్ధ విమానాలు ఉండే అవకాశముంది.**

భారత వాయుసేనను తిరుగులేని శక్తిగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసింది. శత్రు దేశాలైన చైనా, పాకిస్థాన్‌ల సంయుక్త సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత్ ఏకంగా 200కి పైగా ‘రఫేల్’ యుద్ధ విమానాలను మోహరించే భారీ ప్రణాళికకు సిద్ధమైంది. రూ. 3.25 లక్ష కోట్ల విలువైన ఈ మెగా డీల్‌కు సంబంధించి ఫ్రాన్స్‌కు చెందిన ‘డసాల్ట్ ఏవియేషన్’ పూర్తి టెక్నికల్, కమర్షియల్ ప్రపోజల్‌ను భారత్‌కు సమర్పించింది. భవిష్యత్తు యుద్ధ రంగంలో ఆధిపత్యం చెలాయించేందుకు భారత్ తన

..2వ పేజీలో



## దేశంలో అత్యుత్తమ జోన్‌గా
# సౌత్ కోస్ట్ రైల్వే..!!

**రూ.2,493 కోట్ల ఆదాయంతో రికార్డు**

- అతిస్వల్ప కాలంలోనే సౌత్ కోస్ట్ రైల్వే జోన్ సత్తా చాటింది
- ఆంధ్రప్రదేశ్‌లో రూ.54,000 కోట్ల విలువైన రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి
- పైప్‌లైన్‌లో మరో రూ.71,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు ఉన్నాయి.. : కేంద్రం
- గుంతకల్ - బళ్లారి నాలుగు లైన్ల విస్తరణకు రూ.1,205 కోట్లు కేటాయింపు..
- విజయవాడ డివిజన్ కేంద్రంగా రైల్వే అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి
- 5 కొత్త రైల్వే మార్గాలు, 24 మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడి

## అధికారమే లక్ష్యంగా...
# భవిష్యత్ కార్యాచరణ!

2

**కలిసొస్తున్న కమలం నేతలు..**

తెలంగాణలో అధికారం కోసం బీజేపీ వ్యూహం మారిందా?

తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యం

భవిష్యత్ కార్యాచరణపై అధిష్టానం ఫోకస్ చేసింది..

ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో తెలంగాణ బీజేపీ నాయకుల సమావేశం

భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రధాన అజెండాగా ఈ భేటీ జరగనుంది

పార్టీలో మొదలైన ఐక్యత రాగం..!



## వందేమాతరం బిల్లుకు రాష్ట్రపతి
# ఆమోదం..!!

**జాతీయ గీతం స్థాయిలో వందేమాతరం గేయానికి రక్షణ కల్పించేలా ఈ మార్పులు చేసింది**

**ఇటీవలే పార్లమెంటు ఆమోదించిన బిల్లుకు తాజాగా రాష్ట్రపతి ఆమోదం కూడా లభించింది**

**జాతీయ గీతం లేదా గేయం ఆలాపనను అడ్డుకున్న వారికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా**

**ఈ పాటల ఆలాపన జరుగుతున్న సమయంలో అడ్డంకులు సృష్టించేవారికీ ఇవే శిక్షలు విధిస్తారు**

వందేమాతరం గేయానికి మరిన్ని రక్షణలు కల్పించే నేషనల్ ఆనర్ (అమెండ్‌మెంట్) యాక్ట్-2026కు రాష్ట్రపతి ఆమోదం లభించింది. జాతీయ గేయాన్ని అవమానించడాన్ని నేరంగా గుర్తించేలా 1971 నాటి చట్టానికి కేంద్రం తాజాగా మార్పులు చేసిన విషయం తెలిసిందే. జాతీయ గీతం స్థాయిలో వందేమాతరం గేయానికి రక్షణ కల్పించేలా ఈ మార్పులు చేసింది. ఇటీవలే పార్లమెంటు ఆమోదించిన బిల్లుకు తాజాగా రాష్ట్రపతి ఆమోదం కూడా లభించింది. తాజాగా నిబంధనల ప్రకారం, జాతీయ గీతం లేదా గేయం ఆలాపనను అడ్డుకున్న వారికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. ఈ పాటల ఆలాపన జరుగుతున్న సమయంలో అడ్డంకులు సృష్టించేవారికీ ఇవే శిక్షలు విధిస్తారు. అంతకుముందున్న చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం, కేవలం జాతీయ గీతానికి ఈ రక్షణలు ఉండేవి. ప్రస్తుతం వందేమాతరం గేయానికీ ఇవే రక్షణలు కల్పిస్తూ చట్టంలో మార్పులు చేశారు.

## ‘కావేరీ’ విషయంలో.. ఎన్ని అవమానాలకైనా సిద్ధమే : విజయ్



..2వ పేజీలో

## మెడికోలను వాహనంతో ఢీ కొట్టిన నిందితులపై...
# కఠిన చర్యలు..!!

**సచివాలయంలో ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా...**

- ఈ ఘటన జరిగిన తీరును సీఎంకు వివరించిన అధికారులు
- మద్యం మత్తులో ఇద్దరు మెడికోలను కారుతో ఢీ కొట్టి పరారు..
- నిందితులను వెంటనే అరెస్ట్ చేశాం..సీఎంకు తెలిపిన అధికారులు
- నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ వద్దు..
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**అమరావతి :** రాజమహేంద్రవరంలో మెడికోలను వాహనంతో ఢీ కొట్టిన ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఈ ఘటనపై ఆయన ఆరా తీశారు. బాధిత మెడికోలు ప్రియాంక, ఉమేష్ ఆరోగ్య పరిస్థితిని ఉన్నతాధికారులను అడిగి సీఎం చంద్రబాబు తెలుసుకున్నారు. మెడికోలు తీవ్రంగా గాయపడడం బాధాకరమని అన్నారు. ఈ ఘటన జరిగిన తీరును సీఎంకు అధికారులు వివరించారు. మద్యం మత్తులో ఇద్దరు మెడికోలను కారుతో ఢీ కొట్టి

..2లో..

## జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్, విచారణకు
# సుప్రీంకోర్టు నిరాకరణ

2



## ఆందోళన వద్దు..
# నేను మీతోనే ఉన్నా...

**: ప్రధాని నరేంద్ర మోదీ**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎన్డీఏ ఎంపీలతో నిర్వహించిన అల్పాహారం కార్యక్రమంలో పీఎం నరేంద్ర మోదీ పాల్గొన్నారు.

## భారత్-చైనా..
# అధికారుల భేటీ..!!

**“అన్ని అంశాలపై స్పష్టంగా చర్చించాం...**

**వాస్తవాధీన రేఖ వెంబడి పరిస్థితిపై సమీక్ష జరిగింది**

**అపరిష్కృతంగా ఉన్న సరిహద్దు సమస్యలు**

**దశాబ్దాలుగా భారత్-చైనా మధ్య తీవ్ర**

**అపనమ్మకానికి కారణమవుతున్నాయి**

**గల్వాన్ ఘర్షణతో రెండు దేశాల సంబంధాలు**

**తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి**

**ఇటీవల కాస్త సానుకూల వాతావరణం కనిపిస్తోంది**

సరిహద్దు సహా ఇతర విషయాల్లో ఉన్న అపోహలను తొలగించుకునేందుకు భారత్-చైనా అధికారులు సమావేశ



మయ్యారు. ఈ అంశాలపై సంప్రదింపులు, సమన్వయం కోసం ఏర్పాటైన యంత్రాంగం 36వ భేటీ దిల్లీలో జరిగింది. సరిహద్దులో ఉన్న నదుల డేటా షేరింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీపై విదేశాంగ శాఖ సందిస్తూ.. “అన్ని అంశాలపై స్పష్టం గా చర్చించాం. వాస్తవాధీన రేఖ వెంబడి పరిస్థితిపై సమీక్ష జరిగింది” అని పేర్కొంది. అపరిష్కృతంగా ఉన్న సరిహద్దు సమస్యలు దశాబ్దాలుగా భారత్-చైనా మధ్య తీవ్ర అపనమ్మకానికి కారణమవుతున్నాయి. గల్వాన్ ఘర్షణతో రెండు దేశాల సంబంధాలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. ఇటీవల కాస్త సానుకూల వాతావరణం కనిపిస్తోంది. కొన్నినెలల క్రితం షాంఘై సదస్సు కోసం ప్రధాని మోదీ చైనాలో పర్యటించగా.. బ్రిక్స్ సమ్మిట్ కోసం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భారత్ వస్తారని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే WMCC సమావేశం జరిగింది

# మెడికోలను వాహనంతో ఢీ కొట్టిన నిందితులపై కఠిన చర్యలు



**(మొదటిపేజి తరువాయి)** అనంతరం పరారయ్యారని చెప్పారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేశామని సీఎంకు అధికారులు తెలిపారు. నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ వద్దని వారికి సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మెడికో ప్రియాంక ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. వారికి అవసరమైన వైద్య సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బుధవారం రాత్రి రాజమండ్రిలోని ప్రసాద్ ఆదిత్య మాల్‌కు ఇద్దరు యువకులు బాగా తాగి వెళ్లారు. వీరి పరిస్థితిని చూసిన మాల్ సిబ్బంది.. బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించి.. వారిని మాల్‌లోకి అనుమతించలేదు. ఆ కోపంతో వారు దారుణంగా ప్రవర్తించారు. మాల్ సిబ్బందిపై కోపంతో వారు రగిలిపోయారు. కారును వేగంగా పోనిచ్చారు. సరిగ్గా అదే సమయంలో గేటు ముందు నుంచి వెళ్తున్న స్కూటీని బలంగా ఢీకొట్టారు. ఓవర్ స్పీడ్‌తో స్కూటీనీ మళ్లీ ఢీకొట్టారు. దాంతో స్కూటీ వెనుక ఉన్న మెడికో కింద పడిపోయింది. దీంతో ఆమెకు తీవ్రంగా గాయపడింది. మూడోసారి అదే స్పీడ్‌తో ఆమె తలపై నుంచి కారు పోనిస్తూ ముందుకెళ్లారు. ఆమె బ్రెయిన్ డెడ్ అయింది. ఆమె ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతుంది. ఇక స్కూటీ నడిపిన ఆమె స్నేహితుడు కూడా ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారు రాజమండ్రి సమీపంలోని నామవరానికి చెందిన వారిని పోలీసులు చెప్పారు. బ్రెయిన్ డెడ్ అయిన ప్రియాంక.. రాజమండ్రిలోని జీఎస్ఎల్ మెడికల్ కాలేజీలో పీజీ చదువుతోంది.

# అధికారమే లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణ!

**కలిసొస్తున్న కమలం నేతలు..**

**తెలంగాణలో అధికారం కోసం బీజేపీ వ్యూహం మారిందా?**

**తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యం**

**భవిష్యత్ కార్యాచరణపై అధిష్టానం ఫోకస్ చేసింది..**

**ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో తెలంగాణ బీజేపీ నాయకుల సమావేశం**

**భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రధాన అజెండాగా ఈ భేటీ జరగనుంది**

**పార్టీలో మొదలైన ఐక్యత రాగం..!**

తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణపై అధిష్టానం ఫోకస్ చేసింది.. అందులో భాగంగా ఢిల్లీలోని బీజేపీ కేంద్ర



కార్యాలయంలో తెలంగాణ బీజేపీ నాయకుల అత్యున్నత స్థాయి సమావేశం జరుగుతోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ అధ్యక్షతన జరిగే సమావేశంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయి పటిష్టత, భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రధాన అజెండాగా ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో జాతీయ నేతలు సునీల్ బన్సాల్, అభయ్ పాటిల్ తోపాటు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నాయకులు హాజరవుతున్నారు.

**అధికారమే లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణ!...** ప్రస్తుత తెలంగాణ రాజకీయ పరిస్థితులపై సమగ్ర సమీక్ష జరగనుంది. ఇటీవల కొన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షుల నియామకాలు జరిగాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో బీజేపీ విస్తరణపై జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. జూన్ నెలలో నితిన్ నవీన్ తెలంగాణ పర్యటన తరువాత రాష్ట్ర నాయకత్వం చేపట్టిన కార్యక్రమాలు.. రాష్ట్రంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావడానికి అనుసరిస్తున్న వ్యూహాలు, ప్రతి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, సంస్థాగత అంశాలు, క్షేత్ర స్థాయి నివేదికలపై సమీక్ష జరగనుంది. పార్టీ విస్తరణ, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చించి జాతీయ నాయకత్వం రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేయనుంది. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో పార్టీ మరింత దూకుడు పెంచే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

**పార్టీలో మొదలైన ఐక్యత రాగం..!...** తెలంగాణలో అధికారం సాధించాలంటే మొదట నేతల మధ్య ఐక్యత అవసరం. ఆ దిశగా ప్రస్తుత పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. వరుసగా కేంద్రమంత్రులను కలిసి తెలంగాణ అంశాలపై విజ్ఞాపనలు ఇవ్వడం.. పార్లమెంట్ ఆవరణలో గ్రూప్ ఫోటోలు దిగడం ,కలిసి పనిచేయడం మొదలైంది. కేంద్రమంత్రి బండి సంజయ్ – ఈటల రాజేందర్ మధ్య సమన్వయం వంటి పరిణామాలు జరిగాయి. బండి సంజయ్ బీజేపీ ఎంపీలతో వరుసగా విందు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలన్న దిశగా మొదట పార్టీ ఐక్యంగా బలంగా ఉంటే ప్రతిపక్షాలను ధీటుగా ఎదుర్కోవచ్చన్న పంథాలో బిజెపి నాయకత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది.

# భారత్ మాస్టర్ ప్లాన్..!!

**(మొదటిపేజి తరువాయి)** 'ఎయిర్ పవర్'ను అసాధారణ స్థాయిలో పెంచుకుంటోంది. ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సిందూర్' అనుభవాల నేపథ్యంలో.. కేవలం నాణ్యత మాత్రమే కాకుండా సంఖ్యాబలం కూడా యుద్ధంలో ఎంత కీలకమో స్పష్టమయింది. ఇదే కోణంలో రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ప్రక్రియ వేగవంతమైంది.

**రఫేల్ లెక్కలు ఎలా మారనున్నాయి?**

**ప్రస్తుత బలం:** భారత వాయుసేన వద్ద ఇప్పటికే 36 రఫేల్ జెట్లు ఉండగా.. నావికాదళం (Navy) కోసం మరో 26 'రఫేల్-ఎం' (Rafale-M) ఆర్డర్లో ఉన్నాయి. వీటితో కలిపి మొత్తం సంఖ్య 62కి చేరుతుంది.

**114 కొత్త జెట్లు:** తాజాగా ప్రతిపాదించిన 114 కొత్త రఫేల్ జెట్ల డీల్ కార్యరూపం దాలిస్తే, ఈ సంఖ్య 176కి పెరుగుతుంది.

**మరో 31 నావికాదళ జెట్లు:** భవిష్యత్తులో నావికాదళం కోసం మరో 31 రఫేల్-ఎం జెట్లను చేర్చుకునే ప్రణాళిక కూడా ఉంది. ఇవన్నీ పూర్తయితే భారత త్రివిధ దళాల వద్ద 200కి పైగా రఫేల్ యుద్ధ విమానాలు ఉండనున్నాయి. మేక్ ఇన్ ఇండియా: ఈ 114 కొత్త రఫేళ్లలో ఏకంగా 94 జెట్లను భారతీయ రక్షణ పరిశ్రమ భాగస్వామ్యంతో దేశీయంగానే తయారు చేయనున్నారు.

**పాకిస్థాన్, చైనా సవాళ్లకు దీటైన బదులు:** పాకిస్థాన్ మోహరింపు: పాకిస్తాన్ ఎయిర్‌ఫోర్స్ (PAF) వద్ద ప్రస్తుతం F-16లతో పాటు చైనా నుంచి కొనుగోలు చేసిన జే-10C / జే-10CE వంటి 4.5 జనరేషన్ ఫైటర్ జెట్లు, JF-17 యుద్ధ విమానాలు కలిపి మొత్తం 420కి పైగా కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు ఉన్నాయి. చైనా టెక్నికల్ సాయంతో పాక్ తన వాయుసేనను బలపరుచుకుంటోంది.

**చైనా ముప్పు:** ఉత్తర సరిహద్దులో చైనా తన జే-20 స్టీల్త్ ఫైటర్ల సంఖ్యను ఏకంగా 500 వరకు పెంచినట్లు అంచనా. అంతేకాకుండా కొత్త జే-35 స్టీల్త్ ప్లాట్‌ఫారమ్‌లు, జే-16, జే-10జ జెట్లతో పాటు అత్యాధునిక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ నెట్‌వర్క్‌ను చైనా సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో అత్యంత ఆధునిక 4.5 జనరేషన్ రఫేల్ జెట్లు భారీ సంఖ్యలో అందుబాటులోకి వస్తే.. లాజిస్టిక్స్, శిక్షణ, మెయింటెనెన్స్ చాలా సులభం అవుతాయని రక్షణ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**స్వదేశీ ఆయుధాలతో రఫేల్ అనుసంధానం:** కొత్తగా రానున్న రఫేల్ జెట్లలో కేవలం విదేశీ ఆయుధాలే కాకుండా.. భారత్ స్వయంగా అభివృద్ధి చేసిన 'అస్త్ర' (ూర్‌తీఖ) ఎయిర్-టు-ఎయిర్ మిసైల్స్, ఇతర స్వదేశీ సెన్సార్లను జోడించనున్నారు. దీనివల్ల రఫేల్ మరింత శక్తివంతంగా మారుతుంది.

**ఇతర దేశీయ ప్రాజెక్టులు కూడా..** కేవలం రఫేల్ పైనే కాకుండా.. భారత్ తన స్వదేశీ రక్షణ రంగాన్ని బలోపేతం చేసే పనిలో నిమగ్నమైంది. సూపర్ సుఖోయ్, తేజస్ ఎంకే-1ఏ (ువయిుం Mk-1A), తేజస్ ఎంకే-2, అత్యాధునిక ఫిఫ్త్ జనరేషన్ ఫైటర్ జెట్ ప్రాజెక్ట్ అయిన ూవీజూా వంటి స్వదేశీ ప్రాజెక్టులను సమాంతరంగా అభివృద్ధి చేస్తోంది. మొత్తంగా 200ం రఫేల్ ఫైటర్ జెట్లు భారతదేశ ఎయిర్ వార్ వ్యూహంలో గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయి

## 'కావేరీ' విషయంలో.. ఎన్ని అవమానాలకైనా సిద్ధమే : విజయ్

కావేరీ జలాల వివాదంపై తమిళనాడు శాసనసభ సమావేశాల్లో వాడీవేడీ చర్చ జరిగింది. ఈ వ్యవహారంపై ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన ఆరోపణలకు ముఖ్యమంత్రి విజయ్ దీటుగా బదులిచ్చారు. 'కావేరీ' సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వంతో చర్చలను తానే ప్రతిపాదించానన్న సీఎం.. తమిళనాడు ప్రజల కోసం ఎన్ని అవమానాలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ విజయ్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. "మేకెదాటు ప్రాజెక్ట్ చేపట్టకుండా కర్ణాటకను ఆపేందుకు ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుందో చెప్పాలి. కావేరీ వివాదంపై మన పొరుగు రాష్ట్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించి ఐకమత్యాన్ని చాటింది. కానీ, టీవీకే ప్రభుత్వం మాత్రం అఖిలపక్ష సమావేశానికి నిరాకరిస్తోంది. ఇక, మేకెదాటు గురించి చర్చించేందుకు మన సీఎం బెంగళూరుకు వెళ్లాల్సిన అవసరం ఏముంది?" అని ఉదయనిధి ప్రశ్నించారు. దీనికి సీఎం విజయ్ స్పందిస్తూ.. మేకెదాటు ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా తమ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించినట్లు తెలిపారు. దీనిపై ఇప్పటికే ప్రధాని మోదీకి లేఖ రాసిన విషయాన్ని గుర్తుచేశారు. 1969లో ఈ ప్రాజెక్ట్‌కు మొదట అనుమతినిచ్చింది డీఎంకే ప్రభుత్వమేనంటూ ఉదయనిధి విమర్శలకు దీటుగా బదులిచ్చారు. ఇక, బెంగళూరు పర్యటనను కూడా విజయ్ సమర్థించుకున్నారు. "శత్రు దేశాలే తమ సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. అలాంటప్పుడు మన సమస్య పరిష్కారం కోసం పొరుగు రాష్ట్రానికి వెళ్తే తప్పేంటీ? ఈ ప్రయత్నంతో మనం అవమానానికి గురైతే పరిస్థితి ఏంటని కొందరు నన్ను ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ అదే జరిగితే.. తమిళనాడు ప్రజల ప్రయోజనాల కోసం ఎన్ని అవమానాలు ఎదుర్కొనేందుకైనా నేను సిద్ధమే" అని విజయ్ స్పష్టం చేశారు.

# దేశంలో అత్యుత్తమ జోన్‌గా సౌత్ కోస్ట్ రైల్వే..!!

**రూ.2,493 కోట్ల ఆదాయంతో రికార్డు,,,, అతిస్వల్ప కాలంలోనే సౌత్ కోస్ట్ రైల్వే జోన్ సత్తా చాటింది**

**ఆంధ్రప్రదేశ్‌లో రూ.54,000 కోట్ల విలువైన రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి...పైప్‌లైన్‌లో మరో రూ.71,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు ఉన్నాయి.. : కేంద్రం**

**గుంతకల్ - బళ్లారి నాలుగు లైన్ల విస్తరణకు రూ.1,205 కోట్లు కేటాయింపు....విజయవాడ డివిజన్ కేంద్రంగా రైల్వే అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి**

**5 కొత్త రైల్వే మార్గాలు, 24 మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడి**

**న్యూఢిల్లీ :** వైజాగ్ రైల్వే జోన్ రికార్డు స్థాయిలో పురోగతి సాధించిందని కేంద్ర రైల్వే శాఖ వెల్లడించింది. వార్షికంగా రూ. 2,493 కోట్ల ఆదాయంతో దేశంలోనే అత్యుత్తమ జోన్‌గా సౌత్ కోస్ట్ రైల్వే నిలిచిందని పేర్కొంది. అతిస్వల్ప కాలంలోనే సౌత్ కోస్ట్ రైల్వే జోన్ సత్తా చాటిందని తెలిపింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రూ. 54,000 కోట్ల విలువైన రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, పైప్‌లైన్‌లో మరో రూ. 71,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు ఉన్నాయని కేంద్రం పేర్కొంది. విశాఖపట్నం రైల్వే యార్డ్ ఆధునికీకరణ కోసం రూ. 300 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపింది. అలాగే గుంతకల్ – బళ్లారి నాలుగు లైన్ల విస్తరణకు రూ. 1,205 కోట్లు కేటాయించినట్లు కేంద్ర రైల్వే శాఖ పేర్కొంది. విజయవాడ డివిజన్ కేంద్రంగా రైల్వే అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని.. 5 కొత్త రైల్వే మార్గాలు, 24 మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించింది. రైళ్ల భద్రతే లక్ష్యంగా 100 ఇంజిన్లలో 'కవచ్' వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. 2026 చివరి నాటికి



తొలి 100 కిలోమీటర్ల పరిధిలో కవచ్ వ్యవస్థ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నట్లు చెప్పింది. విశాఖపట్నం రైల్వే యార్డ్ పునర్నిర్మాణంలో భాగంగా 6 కొత్త ప్లాట్‌ఫారమ్‌లు అందుబాటులోకి రానున్నాయని పేర్కొంది. తిరుపతి రైల్వే స్టేషన్‌లో భక్తుల రద్దీని నియంత్రించేందుకు రూ. 20 కోట్లతో ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపింది. రైల్వే ప్రమాదాల నివారణకు ఏపీ వ్యాప్తంగా 300కు పైగా రోడ్ ఓవర్ బ్రిడ్జ్‌లు, రోడ్ అండర్ బ్రిడ్జ్‌లు నిర్మిస్తున్నట్లు కేంద్ర రైల్వే శాఖ పేర్కొంది. అలాగే రాబోయే గోదావరి పుష్కరాలు దృష్ట్యా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ముందస్తు సమీక్షలు పూర్తి చేసినట్లు వెల్లడించింది. రాయనపాడు, మంగళగిరి సహా 70కు పైగా రైల్వే స్టేషన్లలో 'అమృత్ భారత్' పథకం కింద ఆధునికీకరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపింది. ప్రయాణికుల సౌకర్యాల కోసం విజయవాడ రైల్వే స్టేషన్‌లో 'స్లీపింగ్ పాడ్స్', విశాఖపట్నం స్టేషన్‌లో 'డెక్కన్ ఛాయ్' వంటి ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు కేంద్ర రైల్వే శాఖ వెల్లడించింది.

# సంపాదకీయం

**జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్, విచారణకు**

## సుప్రీంకోర్టు నిరాకరణ

అలహాబాద్ హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మకు సుప్రీంకోర్టులో తాజాగా ఊరట లభించింది. జస్టిస్ యశ్వంత్ వర్మపై కేసు నమోదు చేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. న్యాయవాది ఘన్‌శ్యామ్ ఉపాధ్యాయ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. చౌకబారు పబ్లిసిటీ కోసమే ఇలాంటి పిటిషన్లు వేస్తున్నారని పిటిషనర్‌పై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయ వ్యవస్థను



దుర్వినియోగం చేయవద్దని హితవు పలికింది. ఇదే అంశంపై గతంలోనూ వచ్చిన పిటిషన్‌నూ కొట్టివేశామని సుప్రీంకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. గతేడాది ఢిల్లీలోని మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం వేళ నోట్ల కట్టలు కనిపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయనపై అవినీతి ఆరోపణలు రావడంతో లోక్‌సభలో అభిశంసన ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఈ లోపే ఏప్రిల్ 9న జడ్జి పదవికి వర్మ రాజీనామా చేశారు. అయితే, యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేసినా నేరపూరిత బాధ్యత తొలగిపోదని ఉపాధ్యాయ్ వాదించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. లాయర్ అయి ఉండి చౌకబారు ప్రచారం కోసం పిటిషన్లు వేస్తున్నారని ఆక్షేపించింది. ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## ఆందోళన వద్దు.. నేను మీతోనే ఉన్నా...

**: ప్రధాని మోదీ**

**పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎన్‌డీఏ ఎంపీలతో శుక్రవారం నిర్వహించిన అల్పాహారం కార్యక్రమంలో పీఎం నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తిరుగుబాటు ఎంపీలకు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు.**



ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత దేవాలయమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. పార్లమెంట్ సమావేశాల్లో ఇటీవల జరుగుతున్న ఆందోళనలు, అంతరాయాలతో కొత్తగా ఎన్నికైన ఎంపీలకు మాట్లాడే అవకాశం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సభ సజావుగా సాగాలని, ప్రతి సభ్యుడూ తన అభిప్రాయాలను వెల్లడించేందుకు అవకాశమివ్వాలన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎన్‌డీఏ ఎంపీలతో శుక్రవారం నిర్వహించిన అల్పాహారం కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు. అందులోని చర్చలు, సమాచారాన్ని తెలుసుకుని తమ ప్రసంగాలను ప్రభావవంతంగా కొనసాగించాలని కోరారు. దేశాభివృద్ధి అనేది రాష్ట్రాల ప్రగతిపైనే ఆధారపడి ఉంటుందన్న ప్రధాని.. ప్రతి ఎంపీ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆయా పురోగతి పనులకు సంబంధించి అవసరమైతే నేరుగా తన కార్యాలయాన్ని(పీఎంఓ) సంప్రదించవచ్చని ఆయన చెప్పారు. పేదలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలతో ఎంపీలు కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశానికి శివసేన నుంచి ఏడుగురు, ఎన్‌సీపీఐ తరఫున 20 మంది, ఎన్‌సీపీ(అజిత్ పవార్ వర్గం) నుంచి ఇద్దరు సహా మొత్తం సుమారు 45 మంది ఎంపీలు హాజరయ్యారు. ఇటీవల టీఎంసీని వీడి ఎన్‌డీఏలో చేరిన ఎంపీలు, అలాగే ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి బయటకు వచ్చి ఏక్‌నాథ్ షిండే శివసేనలో చేరిన మాజీ శివసేన ఎంపీలకు ప్రధాని ప్రత్యేక భరోసానిచ్చారు. 'ఎన్‌డీఏ అనేది ఓ కుటుంబం. ఈ కూటమిలోని ప్రతి పార్టీకి చెందిన ఎంపీకి సమానమైన గౌరవం ఉంటుంది. నేను ఒక పార్టీకి మాత్రమే కాదు.. ప్రతి ఎంపీకి అండగా ఉంటాను. ఇందులో ఎలాంటి ఆందోళనా అవసరం లేదు' అని మోదీ చెప్పుకొచ్చారు. భేటీ అనంతరం ఒక్కో ఎంపీతో విడివిడిగా మాట్లాడిన మోదీ.. వారి వారి నియోజకవర్గాల పరిస్థితులు, అక్కడి ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. అంతకుముందు రోజు కూడా తన నివాసంలో బీజేపీకి చెందిన 37 మంది ఎంపీలతో విందు నిర్వహించారు మోదీ. పాలన, పార్లమెంటు వ్యవహారాలు, ప్రజా సేవలపై వారితో అభిప్రాయాలు పంచుకున్నారు. అలాగే ఢిల్లీలోని రాజకీయ ప్రచారాల ప్రభావానికి లోనుకాకుండా ఉండాలని, ప్రతిపక్ష సభ్యులతోనూ సత్సంబంధాలు కొనసాగించాలని ఎంపీలకు మోదీ సూచించినట్లు తెలుస్తోంది.

## ఏదైనా డిగ్రీ అర్హతతో ISROలో 242 ఉద్యోగాలు..

**ఆగస్టు 16 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు**




నిరుద్యోగ యువతకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO) మరో భారీ నోటిఫికేషన్ వెలువడింది. ఇస్రోలో Assistant, Upper Division Clerk (UDC), Junior Personal Assistant (JPA), Stenographer పోస్టుల భర్తీకి అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 242 పోస్టులను భర్తీ చేయనుంది. ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ఆగస్టు 16, 2026 వరకు కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం, ముఖ్యంగా దేశంలోని ప్రముఖ అంతరిక్ష సంస్థలో పనిచేయాలనుకునే అభ్యర్థులకు ఇది మంచి అవకాశం.

## విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఉద్రిక్తత

**విజయవాడ:** పశ్చిమ నియోజకవర్గం పూర్ణనందపేట బాప్టిస్ట్ నగర్‌లో వైకాపా దీక్షా శిబిరం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ప్రజల్ని ఇబ్బంది పెట్టేలా దీక్షా శిబిరం ఏంటని



తెలుగుదేశం ఆందోళన చేపట్టింది. నిరుద్యోగులు, బాధితులు ఎవరూ లేకుండా పెయిడ్ ఆర్టిస్టులతో దొంగ శిబిరాలు నడుపుతున్నారంటూ తెదేపా ఆందోళన చేపట్టింది. పశ్చిమ నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బుద్దా వెంకన్న నేతృత్వంలో వైకాపా దీక్షా శిబిరం వద్దకు తెలుగుదేశం శ్రేణులు పెద్దఎత్తున వెళ్లారు. మార్గమధ్యలో బుద్దా వెంకన్నను పోలీసులు అడ్డుకుని ఆయన ఇంటికి తరలించారు.

# సంక్షేమం-అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం..

## ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**బుక్కపట్నం :** ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే





సాధ్యమని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం గూనిపల్లి గ్రామంలో నిర్వహించిన "ఇంటింటా తెలుగుదేశం" డోర్ టూ డోర్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల ద్వారా వివరించారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా వెనుకబడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవనోపాధుల కార్పొరేషన్ డైరెక్టర్ యశోద రాయుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ధర్మవరంలో ఆగస్టు 28న...

# మెగా జాబ్ మేళా..

## పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈనెల 28న నిర్వహించనున్న మెగా జాబ్



మేళా పోస్టర్‌ను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం ధర్మవరంలో ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, సంస్కృతి సేవా సంస్థ సహకారంతో ధర్మవరంలోని సీఎన్‌బీ కళ్యాణ మండపంలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, వివిధ విద్యా కోర్సులు పూర్తి చేసిన యువత ఉద్యోగాల కోసం కంపెనీల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా, దేశంలోని ప్రముఖ సంస్థలను ధర్మవరానికే తీసుకువచ్చి మెగా జాబ్ మేళా నిర్వహిస్తు న్నామని చెప్పారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో సుమారు 90కు పైగా ప్రముఖ జాతీయ, బహుళజాతి సంస్థలు పాల్గొని అభ్యర్థులకు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ, నర్సింగ్, ఏదైనా డిగ్రీ, బి.టెక్, పీజీ పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు వేతనం లభించే అవకాశముందని పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో హాజరు కావాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు నైపుణ్యం పోర్టల్ ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ముందస్తు నమోదు చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే సమన్వయకర్త వీరయ్య, ధర్మవరం ఆర్డీవో, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

### కదిరిలో 'ఒక నెల-ఒక్క నియోజకవర్గం...

# నాలుగు పర్యటనలు' ప్రారంభం..

## 76 అర్జీల స్వీకరణ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**కదిరి :** ప్రజా సమస్యలను సత్వరంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "ఒక నెల--ఒక్క నియోజకవర్గం-నాలుగు పర్యటనలు" కార్యక్ర మంలో భాగంగా తొలి విడత పర్యటన శుక్రవారం కదిరి ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ఆర్డీఓ కలావతి, తహసీల్దార్ రెడ్డి శేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 76 అర్జీలు అందగా, వాటిని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యల కోసం ఎండార్స్ చేశారు. జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ, ప్రత్యేక షెడ్యూల్ ప్రకారం ప్రతి శుక్రవారం అధికారుల బృందం నియోజకవర్గంలో పర్యటిస్తుందని తెలిపారు. మొదటి వారంలో ప్రజల నుంచి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు స్వీకరిస్తామని, రెండో, మూడో వారాల్లో వాటి పరిష్కారం కోసం అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని, నాలుగో వారంలో పరిష్కరించిన అర్జీలకు సంబంధించిన పత్రాలను అర్జీదారులకు అందజేస్తామని వివరించారు. ఇప్పటికే పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని, ఈ నెల మొత్తం కదిరి నియోజకవర్గంలో కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగమంతా ఒకే నియోజకవర్గానికి కేటాయించి ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించడం వినూత్న కార్యక్రమమని పేర్కొన్నారు. చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సహా ఇతర సమస్యలను అధికారులు ప్రజల వద్దకే వెళ్లి పరిష్కరించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజాసేవలో నిమగ్నమైన జిల్లా అధికారులను అభినందించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు, గ్రామస్థులు, రైతులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.







### పరిష్కారమే లక్ష్యంగా ప్రతి అర్జీపై బాధ్యతాయుతంగా...

# స్పందించాలి: ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**పుట్టపర్తి :** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించి, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా ప్రతి అర్జీపై బాధ్యతాయుతంగా స్పందించాలని ప్రభుత్వ అధికారులకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఆదేశించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించారు. తాగునీరు, భూ సమస్యలు, పెన్షన్లు, రెవెన్యూ, విద్యుత్, రోడ్లు, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రజలు తమ వినతులను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, జవాబుదారీ తనంతో విధులు నిర్వహించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి సంకోచం లేకుండా తమను సంప్రదించవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రజా గ్రీవెన్స్‌లో మొత్తం 12 అర్జీలు స్వీకరించగా, వాటిలో విద్యుత్ శాఖకు సంబంధించిన 6, రెవెన్యూ శాఖకు సంబంధించిన 5, పోలీసు శాఖకు సంబంధించిన 1 అర్జీ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ విజయ్ కుమార్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, కృష్ణారెడ్డి, మురళీధర్ రెడ్డి, గడ్డం రమణారెడ్డి, సురేష్, అంబులెన్స్ రమేష్, వెంకటరెడ్డి, బేకరి నాయుడు, దేవేంద్ర రెడ్డి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### DSC అక్రమాలపై CBI

# విచారణ జరిపించాలి..

## మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి

### : నల్లమాడ మండల వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు ఇడగుట్టు జయమ్మ

**నల్లమాడ :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పిలుపు మేరకు నల్లమాడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఙూజ--2025లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (జదీ×)తో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ పార్టీ నాయకులు, ఙూజ బాధితులు, నిరుద్యోగ యువత ఈ దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లమాడ మండల వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు ఇడగుట్టు జయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను తీవ్రంగా నిరాశపరిచిందన్నారు. ఉపాధ్యాయ నియామకాల్లో పారదర్శకతను పాటించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఙూజ--2025లో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలు, ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై స్వతంత్ర సంస్థ అయిన జదీ×తో విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెలా రూ.3,000 నిరుద్యోగ భృతి వెంటనే అందజేయాలని కోరారు. అలాగే విద్యార్థులకు అందాల్సిన విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను ఎలాంటి ఆలస్యం లేకుండా విడుదల చేసి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఙూజ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని జయమ్మ డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, ఉద్యోగాల కోసం సంవత్సరాలుగా శ్రమిస్తున్న అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు తమ ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షల్లో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ఙూజ బాధితులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

### అనారోగ్య బాధిత కుటుంబాలకు అండగా రూ.15.36 లక్షల

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**ధర్మవరం :** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) ఎంతో అండగా నిలుస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ధర్మ వరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయం లో నిర్వహించిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.15,36,742 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీదైన వైద్య చికిత్సల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప భరోసాగా నిలుస్తోందన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్‌ఎఫ్ ద్వారా వేగంగా ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనారోగ్యం కారణంగా ఎలాంటి కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ క్లిష్ట సమయంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.




# మడకశిర కెనరా బ్యాంక్ గోల్డ్ లోన్ మోసం ఛేదన

## ప్రధాన నిందితుడి అరెస్ట్.. రూ.30.20 లక్షల నగదు స్వాధీనం

**పుట్టపర్తి :** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిరలోని కెనరా బ్యాంక్‌లో జరిగిన భారీ గోల్డ్ లోన్ మోసం కేసును పోలీసులు ఛేదించి ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.30.20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను అడిషనల్ ఎస్పీ కేవీ మహేష్, మడకశిర సీఐ రాజ్‌కుమార్‌తో కలిసి మీడియాకు వెల్లడించారు. మడకశిర పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నం.91/2026 కేసులో ప్రధాన నిందితుడు సుందరేష్ చారి (33), గుడిబండ మండలం ఎస్.రాయపురం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అనంతపురంలోని కెనరా బ్యాంక్ రీజినల్ కార్యాలయం నుంచి వచ్చిన రీ-అప్రైజర్ల బృందం నిర్వహించిన తనిఖీల్లో 7 మంది పేర్లపై ఉన్న 12 గోల్డ్ లోన్ ఖాతాల్లో తాకట్టు పెట్టిన సుమారు 872.8 గ్రాముల బంగారు ఆభరణాలు నకిలీవని నిర్ధారించింది. వీటి ఆధారంగా బ్యాంకు నుంచి రూ.70.66 లక్షల గోల్డ్ లోన్లు పొందినట్లు గుర్తించి బ్యాంకు అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అంకిత సురాన, పెనుకొండ ఇన్‌చార్జి డీఎస్పీ నారాయణస్వామి పర్యవేక్షణలో మడకశిర సీఐ రాజ్‌కుమార్ దర్యాప్తు నిర్వహించారు. గోల్డ్ అప్రైజర్‌గా పనిచేసిన సుందరేష్ చారి తన అధికారిక హోదాను దుర్వినియోగం చేసి, ఖాతాదారుల పేర్లపై నకిలీ బంగారు ఆభరణాలను అసలైనవిగా ధృవీకరించి రుణాలు మంజూరు చేయించినట్లు విచారణలో తేలింది. ఈ మొత్తాన్ని బెంగళూరులో గుర్రపు పందేలు, విలాసాలకు ఖర్చు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో నిందితుడిని మడకశిర పట్టణంలోని వై.బి.హళ్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.30.20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు తెలిపారు. కేసులో ఇతర నిందితుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు బంగారు రుణాలు తీసుకునే సమయంలో బ్యాంకు నిబంధనలు పాటించాలని, అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా బ్యాంకు అధికారులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. అలాగే బ్యాంకులు అప్రైజర్ల నియామకంలో పూర్తి స్థాయి పరిశీలనతో పాటు వారి పనితీరుపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు.



పల్లె సాక్షి



### గుత్తి-గుంతకల్లు జాతీయ రహదారి పనులు

# వేగవంతం చేయాలి

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వినతి**

**న్యూఢిల్లీ** : అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గంలో జాతీయ రహదారుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరుతూ అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ



కేంద్ర రహదారుల రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి మూడు కీలక వినతి పత్రాలను సమర్పించారు. గుత్తి-గుంతకల్లు జాతీయ రహదారి టెండర్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఎంపీ కోరారు. అలాగే హైదరాబాద్--బెంగళూరు జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44)ను విస్తరించేందుకు పరిపాలనా, ఆర్థిక అనుమతులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం పట్టణ పరిధిలో సాక్షి కార్యాలయం అండర్‌పాస్ నుంచి ప్రసన్నాయపల్లి అండర్‌పాస్ వరకు సర్వీస్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు ప్రసన్నాయపల్లి వద్ద ప్రతిపాదిత వాహన అండర్‌పాస్‌ను ప్రధాన క్రాస్‌రోడ్డు సమీపానికి మార్చాలని సూచించారు. అదేవిధంగా ఎన్‌హెచ్-42, ఎన్‌హెచ్-544డి మధ్య తూర్పు బైపాస్ (ఈస్ట్ బైపాస్) నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, భారీ వాహనాలను నగరానికి వెలుపలే మళ్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రాజెక్టులు అమలైతే అనంతపురం నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు రవాణా, పారిశ్రామిక, వాణిజ్య అభివృద్ధికి ఊతం లభిస్తుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై

# సిపిఐ జీపు యాత్ర

**యాడికి** : దేశంలో మార్పు రావాలనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చేపట్టిన జీపు యాత్ర శుక్రవారం యాడికి మండల కేంద్రానికి చేరుకుంది. కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆగస్టు 17న అనంతపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే భారీ ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద జరిగిన సభకు సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి. జాఫర్, జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడి రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. వర్షాభావంతో బావులు, బోర్లు ఎండిపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని తెలిపారు. యాడికి కాలువకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని, అర్హులైన నేతన్నలకు "నేతన్న సేవ" పథకం కింద రూ.25 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కరువు మండలాలను అధికారికంగా ప్రకటించి, ఎల్‌నినో వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు పరిహారం, పంట బీమా క్లెయిమ్‌ల చెల్లింపు, ప్రత్యామ్నాయ పంటలకు ఉచిత విత్తనాలు, డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలు అందించాలని కోరారు. డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యుడు బి. కేశవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య, సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, అజయ్‌బాబు, నీలూరు లక్ష్మయ్య, శ్రీరాములు, ఓబిరెడ్డి, కుల్లాయిరెడ్డి, రామసుబ్బారెడ్డి, పల్లా కృష్ణమూర్తి, పుట్లూరు చౌడయ్య, మల్లారెడ్డి, వెంకటస్వామి, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ నినోపై రైతులకు...

# ముందస్తు అవగాహన

**యాడికిలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమం**

**యాడికి** : ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమం యాడికి మండలంలో విస్తృతంగా



నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి శేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో అధికారులు గ్రామాల్లో రైతుల పొలాలను సందర్శించి ఎల్ నినో ప్రభావం, నీటి పొదుపు, వర్షపు నీటి నిల్వ, బిందు--తుంపర సేద్యం, తక్కువ కాలపరిమితి గల పంటలు, అంతర పంటల సాగుపై అవగాహన కల్పించారు. వాతా వరణ పరిస్థితులకు అనుగుణం గా పంటల ప్రణాళిక రూపొందించు కోవాలని, వ్యవసాయ శాఖ సూచనలను పాటించి నీటి వనరులను పొదుపుగా వినియో గించు కోవాలని అధికారులు రైతులకు సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా మాట్లాడుతూ, రైతుల ఆదాయ భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముందస్తు చర్యలతో ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ధర్మవరం చేనేతకు ప్రపంచ ఖ్యాతి తీసుకొస్తాం..

**: మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ధర్మవరం** : 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'నేతన్న







సేవలో' కార్యక్రమం ధర్మవరంలో ఘనంగా జరిగింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత అనేది భారతీయ సంస్కృతి, సంప్రదాయం, స్వదేశీ స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 82 వేల మంది అర్హులైన నేతన్నలకు రూ.179 కోట్ల వ్యయంతో 'నేతన్న సేవ' పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే 109 చేనేత సహకార సంఘాలకు రూ.79 కోట్ల క్యాష్ క్రెడిట్, రూ.150 కోట్లతో ఉచిత విద్యుత్, 50 ఏళ్లు పైబడిన అర్హులైన చేనేత కార్మికులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందిస్తున్నట్లు వివరించారు. ధర్మవరం చేనేత రంగం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.40 కోట్ల వ్యయంతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ మంజూరైందని, త్వరలో వీవర్ సర్వీస్ సెంటర్, సిల్క్ యార్న్ డిపో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ధర్మవరం పట్టు చీరకు అంతర్జాతీయ బ్రాండ్ గుర్తింపు తీసుకురావడమే తన లక్ష్యమని, ఈ-కామర్స్, ఆధునిక మార్కెటింగ్, బ్రాండింగ్ ద్వారా ప్రపంచ మార్కెట్‌లో ధర్మవరం సిల్క్‌కు ప్రత్యేక స్థానం కల్పిస్తామని చెప్పారు. కార్యక్ర మం అనంతరం సంస్కృతి సేవా సంస్థ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 28న ధర్మవరంలోని సీఎన్‌బీ కళ్యాణ మండపంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్లను మంత్రి



ఆవిష్కరించారు. ధర్మవరం నియోజక వర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కుని ఉద్యోగాలు పొందాలని ఆయన పిలుపునిచ్చారు. కార్య క్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్య దర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, హ్యాండ్లూమ్ శాఖ అధికారులు, చేనేత కార్మికు లు, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సమన్వయంతో

# విజయవంతం చేయాలి

**: జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్**

**శ్రీ సత్యసాయి జిల్లా** : పోలీసు సిబ్బంది విధుల నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో








వ్యవహరించాలని, రానున్న ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక పరేడ్ మైదానంలో ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందికి నిర్వహించిన పరేడ్‌లో పాల్గొన్న ఆయన, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధుల నిర్వహణలో పాటించాల్సిన క్రమశిక్షణ, ఆరోగ్య సంరక్షణ, ఎస్కార్ట్ డ్యూటీలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరేడ్ నిర్వహణతో పాటు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమగ్రంగా దిశానిర్దేశం చేశారు. సిబ్బంది శారీరక దృఢత్వాన్ని కాపాడుకుంటూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ప్రజాసేవకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎస్కార్ట్ డ్యూటీల నిర్వహణలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా



అమలు చేయాలని, ప్రతి పరిస్థితిలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు లేదా వ్యక్తిగత ఇబ్బందులను సంకోచం లేకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, పరేడ్‌తో పాటు నిర్వహించే ప్రతి కార్యక్రమం విజయవంతం అయ్యేలా అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐలు మహేష్, వలి, ఉమామహేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ఐలు వీరన్న, ప్రసాద్, కృష్ణ నాయక్‌తో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

### అమీన్ నగర్‌లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో

# ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి** : కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న





సందర్భంగా కదిరి పట్టణ మున్సిపల్ 6వ వార్డు అమీన్ నగర్‌లో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం--డోర్ టు డోర్ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలనే లక్ష్యంతో కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. పర్యటనలో భాగంగా స్థానికులు ప్రస్తావించిన తాగునీరు, పారిశుద్ధ్యం, వీధులు, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్‌కు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు తీసుకురావడంతో పాటు ప్రతి గ్రామం, ప్రతి వార్డు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో 6వ వార్డు ఇన్‌చార్జి చైతన్య, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మహబూబ్, శేషు, చల్లా శ్రీనివాసులు, పిచ్చిలి శంకర్, ఖాసిం వలి, విశ్వనాథ్, ప్రవీణ్, రత్తమ్మ, గంగారత్నమ్మ, ఉమాదేవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## హరోంహర నామస్మరణతో మార్మోగిన..
# కొత్త వీరప్పల్లి శ్రీ బాల సుబ్రహ్మణ్యస్వామి ఆలయం

**పెద్దపంజాణి ఆగస్టు 7 పల్లె సాక్షి :** పెద్దపంజాణి మండలం కొత్త వీరప్పల్లి పొద్దగల గుర్రప్పకుట్టలో ఉన్న శ్రీ యోగ నందీశ్వర స్వామి ఆలయ ఆవరణంలో గల శ్రీ బాలసుబ్రమణ్య స్వామి ఆలయం శుక్రవారం హరోం హర నామస్మరణతో మార్మోగింది గత రెండు రోజులుగా



ఆడికృత్తికను పురస్కరించుకొని పలు కార్యక్రమాలు నిర్వహించారు శ్రీ బాల సుబ్రమణ్య స్వామి ఆలయ జీర్ణోదరణ దాత నడింపల్లి పురుషోత్తమరాజు దంపతులు వేద పండితుల ఆధ్వర్యంలో పలు హోమాధి కార్యక్రమాలు నిర్వహించారు బాలసుబ్రమణ్య స్వామికి విశేష అభిషేకాలు వివిధ పుష్పాలతో అలంకరణ జరిగిన తర్వాత దర్శన భాగ్యం కల్పించారు సుదూర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి పుష్పకావిలను చెల్లించుకున్నారు కర్ణాటక రాష్ట్రం బెంగళూరు ఆక్స్ వర్డ్ విద్యా సంస్థల అధినేత రమేష్ రాజు వై శ్రీనివాసరాజు అదేవిధంగా ప్రముఖ పారిశ్రామికవేత్తలు దివ్యశ్రీ కన్స్ట్రక్షన్స్ అధినేత భాస్కర్ రాజు సతీమణి హారతి దేవి పారిశ్రామిక ప్రముఖుడు మాదిరాజు సుదర్శన రాజులను ఆలయ మౌలిక వసతుల ప్రదాత జీర్ణోదరణ ధాత నడింపల్లి పురుషోత్తం రాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామి వాళ్ళ దర్శన భాగ్యం కల్పించారు భక్తులకు భోజన వసతి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కొత్త వీరప్పల్లి గ్రామస్తులు క్షత్రియ ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు

## గడ్డంవారిపల్లిలో...
# 'మేరా రేషమ్ – మేరా అభియాన్'

**చౌడేపల్లి ఆగస్టు 7 పల్లె సాక్షి :** చౌడేపల్లి మండలం, గడ్డంవారిపల్లి గ్రామంలో "మేరా రేషమ్ – – మేరా అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డిఎస్ఓ రాధా



మేడమ్, సీఎస్బీ సైంటిస్ట్ అలేఖ్య మేడమ్, ఏఎస్ఓ అరుణ మేడమ్ మరియు టీఏ వనజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్ఓ రాధా మేడమ్ రైతుల మల్బరీ తోటలను, పట్టుపురుగుల పెంపకం షెడ్లను క్షేత్రస్థాయిలో సందర్శించారు. పట్టు పరిశ్రమ అభివృద్ధికై ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు, సబ్సిడీల వివరాలను రైతులకు సమగ్రంగా వివరించారు. మల్బరీ తోటల రక్షణ కోసం తోటల చుట్టూ నేపియర్ గడ్డి సాగు చేయాలని రైతులకు సూచించడంతో పాటు, దిగుబడి పెంపునకు అవసరమైన పలు సాంకేతిక సలహాలు అందించారు. అనంతరం సీఎస్బీ సైంటిస్ట్ అలేఖ్య మేడమ్ మాట్లాడుతూ, మల్బరీ తోటలు మరియు పట్టుపురుగులను ఆశించే వివిధ రకాల తెగుళ్ళు, వ్యాధులు గురించి రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక రైతు శ్రీ సుబ్రహ్మణ్యం గారి మల్బరీ తోటలో వేరు కుళ్లు వ్యాధి నివారణపై ప్రత్యక్ష క్షేత్ర ప్రదర్శన నిర్వహించి, వ్యాధి నివారణకు చేపట్టాల్సిన చర్యలను ప్రాక్టికల్‌గా చూపించారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి, సోమల, మరియు సదుం మండలాలకు చెందిన విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్లు స్థానిక పట్టు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత కిషోర్

**మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి**

**పీలేరు పల్లె సాక్షి :** తెలుగుదేశం పార్టీలోని ప్రతి కార్యకర్తకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి కిషోర్ నాయుడు స్ఫూర్తి ప్రదాత అని పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి అన్నారు. పార్టీ



అధినేత లోకేష్ నుంచి మై టీడీపీ యాప్ లో యాక్టివ్ గా పని చేస్తున్న కిషోర్ కు అభినందనలు అందాయి .ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు .పార్టీ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుంటే ప్రతి ఒక్కరికి పార్టీ అధినాయకత్వం గుర్తిస్తుందని కిషోర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల వైస్ చైర్మన్ పోలిశెట్టి సురేంద్ర ,దేశం నేత ఎం పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ డిటీ పై దేశం యువనేత చిందులు

**పీలేరు పల్లె సాక్షి :** పీలేరు మండల రెవిన్యూ కార్యాలయం లో శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ పై తెలుగు యువత నేత చిందులు వేశారు. ఒక పని కోసం ఎన్నిసార్లు మీ చుట్టూ తిరగాలంటూ నిలదీశారు.పనులు చెయ్యకపోతే మా ఫైల్ ఇచ్చేయండంటూ అడిగారు.మాకే ఇలా ఉంటే ఇక




సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రెవిన్యూ కార్యాలయం పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనాటినుంచి సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రదక్షిణలు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సర్టిఫికెట్ కోసం వీఆర్వోలు రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. గాడి తప్పిన ఈ పరిపాలన పై ప్రజాప్రతినిదులు సైతం పట్టించుకోవడంలేదని వారు మాత్రం తమ పనులను చక్కబెట్టుకొని వెళ్తున్నరు ,అంటూ ప్రజలు బహిరంగ విమర్శిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన పీలేరు రెవెన్యూ కార్యాలయంలోనే నెలకొన్న ఈ పరిస్థితులపై జిల్లా స్థాయి అధికారులు దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైంది.

# మదనపల్లి చేనేతకు ప్రత్యేక బ్రాండ్ తీసుకొస్తాం

## నేతన్న సేవలో' పథకం ద్వారా చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా
## అన్నమయ్య జిల్లాలో 3,869 మంది లబ్ధిదారులకు రూ.9.67 కోట్ల ఆర్థిక సాయం : ఎమ్మెల్యే షాజహాన్ బాషా
## మదనపల్లి కలెక్టరేట్లో ఘనంగా 12వ జాతీయ చేనేత దినోత్సవ నిర్వహణ

**మదనపల్లె, ఆగస్టు 7 పల్లె సాక్షి :** 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'నేతన్న సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం చీరాలలో ప్రారంభించి, అర్హులైన చేనేత కార్మికుల బ్యాంకు ఖాతాల్లో రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాష మరియు డిఆర్ఓ వెంకటేశు ముఖ్య అతిథిలుగా హాజరైనారు. ఈ సందర్భంగా మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా మాట్లాడుతూ.. మదనపల్లి చేనేతకు ప్రత్యేక బ్రాండ్ గుర్తింపు తీసుకురావడం తమ హక్కు అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, మదనపల్లి చేనేతకు ప్రత్యేక బ్రాండ్ గుర్తింపు ప్రకటించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేనేత రంగ ప్రతినిధులు, నాయకులతో కలిసి ముఖ్యమంత్రిని కలిసి ఈ అంశంపై ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి సమర్పించే పట్టు వస్త్రాలను మదనపల్లి చేనేత కార్మికుల నుంచే కొనుగోలు చేసేలా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 50 సంవత్సరాలు దాటిన అర్హులైన చేనేత కార్మికులకు నెలకు రూ.4,000 పింఛన్, చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తూ చేనేత రంగ సంక్షేమానికి తోడ్పడుతోందని తెలిపారు. అలాగే సహకార సంఘాలకు ఆర్థిక చేయూత, హ్యాండ్లూమ్ పార్కులు, చేనేత మ్యూజియంల ఏర్పాటు వంటి కార్యక్రమాల ద్వారా చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకొని తమ జీవనోపాధిని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకం ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు చేనేత కార్మికుల గృహ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. పోతబోలు ప్రాంతంలో సుమారు 1,250 ఇళ్లను అందించే కార్యక్రమం కొనసాగుతోందని, అదనంగా అందుబాటులో ఉన్న భూమిని ఉపయోగించి చేనేత కార్మికులకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు కృషి చేస్తామని తెలిపారు. కోళ్లపల్లె సచివాలయం సమీపంలోని అసంపూర్తిగా ఉన్న చేనేత భవన్‌ను పూర్తి చేసేందుకు రూ.15 లక్షలు సమకూర్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. పంచాయతీ ద్వారా లేదా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు చేయించి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. చేనేత భవన్ పూర్తయిన తర్వాత చేనేత దినోత్సవం సహా చేనేతకు సంబంధించిన కార్యక్రమాలను అక్కడే నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ కాలనీలు, ప్రాంతాల్లో మగ్గాలు ఏర్పాటు చేసుకుని చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలపై సచివాలయాల ద్వారా సమగ్ర సర్వే నిర్వహించాలని అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి గృహ సదుపాయంతో పాటు అవసరమైన చేనేత పరికరాలు, టూల్‌కిట్లు





అందించేలా ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ప్రస్తుతం అమలు చేస్తున్న రూ.25 వేల సహాయ కార్యక్రమంలో అర్హులైన పేద చేనేత కుటుంబాలు ఒక్కటి కూడా మిగిలిపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాస్టర్ వీవర్లతో చేనేత కార్మికులకు ఉన్న సమస్యలను గుర్తించి, సంబంధిత వర్గాలతో చర్చించి పరిష్కార మార్గాలు కనుగొనాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, చేనేత నాయకులు సమన్వయంతో పనిచేసి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని కోరారు. మదనపల్లిలో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయడం చేనేత రంగ అభివృద్ధికి ఎంతో అవసరమని గతంలో క్లస్టర్ కోసం ప్రతిపాదనలు చేసినప్పటికీ కొన్ని కారణాలతో ప్రక్రియ ముందుకు సాగలేదని తెలిపారు. సంబంధిత మంత్రితో ఇప్పటికే చర్చించామని, మరోసారి చర్చించి మెగా టెక్స్‌టైల్ పార్కుకు అనుమతులు, మంజూరు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. "చేనేత కార్మికులకు ఏ సమస్య ఉన్నా దానిని నా సమస్యగా గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చేనేత కార్మికులు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి లేదా స్థానిక నాయకుల దృష్టికి తీసుకురావాలని, వాటిని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చేనేత రంగ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, ఉపాధి అవకాశాల పెంపు, మార్కెట్ సదుపాయాల కల్పనకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు, చేనేత కార్మికులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ..చేనేత రంగం భారత స్వాతంత్ర్య ఉద్యమంతోముడిపడి ఉన్న గొప్ప వారసత్వమని, చేనేత కార్మికుల కళా నైపుణ్యం, కృషి, ప్రతిభ దేశవ్యాప్తంగా ఎంతో గౌరవాన్ని పొందుతున్నాయని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేష్ తెలిపారు. మహాత్మా గాంధీ పిలుపునిచ్చిన "స్వదేశీ వస్త్రాలను ధరించండి – – విదేశీ వస్త్రాలను బహిష్కరించండి"అనే నినాదంతో స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత రంగం కీలక పాత్ర పోషించిందని అన్నారు. దేశం ఉన్నంతకాలం చేనేత కార్మికుల కళా నైపుణ్యం, గొప్పతనం కొనియాడబడుతూనే ఉంటుందని పేర్కొన్నారు. చేనేత రంగం ప్రాధాన్యతను గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. చేనేత వృత్తికి ఇది గర్వకారణమన్నారు. చేనేత కార్మికుల కష్టాలు, సమస్యలను గుర్తించిన ప్రభుత్వం వారి కోసం పెన్షన్లు, ముద్ర రుణాలు, ఉచిత విద్యుత్ పథకం, నేతన్న సేవా పథకం తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందకుండా అర్హులైన చేనేత కార్మికులు ఎవరూ మిగిలిపోకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన, తమ సమస్యలను చెప్పుకోలేని కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు."అనర్హులు ఒకరిద్దరు మిగిలినా పరవాలేదు కానీ, అర్హులు ఒక్కరు కూడా మిస్ కాకూడదు" అనే విధానంతో అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ పథకం అమలులో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు కార్యక్రమంలో చేనేత మరియు జౌళి శాఖ అధికారి పవన్ కుమార్ అన్నమయ్య జిల్లా లో ప్రభుత్వం ద్వారా అమలు చేయుచున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల పై నివేదికను వివరించారు. చేనేత రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. 'నేతన్న సేవలో' పథకం ద్వారా అర్హులైన ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవనోపాధికి భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో మొత్తం 3,950 మంది చేనేత కార్మికులు నమోదు చేసుకోగా, అందులో 3,121 మంది చేనేత నూలు నేసే కార్మికులు, 829 మంది పవర్‌లూమ్ కార్మికులు ఉన్నారు. అర్హత ప్రమాణాల ఆధారంగా జిల్లాలో 3,869 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా, వారికి మొత్తం రూ.9.67 కోట్ల ఆర్థిక సహాయం అందించబడుతోందన్నారు.

**మండలాల వారీగా లబ్ధిదారుల వివరాలు:-** మదనపల్లె – 2,756 మంది, తంబళ్లపల్లె – 592 మంది, పీలేరు – 200 మంది, రాయచోటి – 223 మంది, పుంగనూరు – 39 మంది.

ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో 2026 – 27 ఆర్థిక సంవత్సరానికి చేనేత మరియు జౌళి శాఖ మరియు డిఆర్డిఏ ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజీ ద్వారా 51 మంది చేనేత మహిళ సంఘ సభ్యులకు రూ. 83,50,001/- మెగా చెక్కును ముఖ్య అతిథుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం కొంతమంది నేతన్నలకు మదనపల్లి శాసనసభ్యులు చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరామ్, చేనేత శాఖ అధికారి పవన్ కుమార్ ,చేనేత సంఘ నాయకులు నీలకంఠ, సిద్ధప్ప,హరికృష్ణ, సత్యం పురుషోత్తం, నరసింహ, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు,చేనేత మరియు జౌళి శాఖ అధికారులు, ఇతర జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్యకర్త ఎస్. అక్బర్ బాషాకు అండగా టీడీపీ రాజంపేట
# పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్

**పెద్దమద్యం పల్లె సాక్షి :** కిడ్నీ వైఫల్యంతో చికిత్స పొందుతున్న కార్యకర్తకు రూ.10,000 ఆర్థిక సహాయం తంబళ్లపల్లె నియోజకవర్గం, పెద్దమండ్యం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ అంకితభావ కార్యకర్త ఎస్. అక్బర్ బాషా తీవ్ర అనారోగ్యంతో కిడ్నీ వైఫల్యానికి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ వైస్ చైర్మన్, టీడీపీ రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. చికిత్స నిమిత్తం తన వంతు బాధ్యతగా రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసి పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచారు...ప్రతిపక్షంలో పార్టీ కోసం పోరాడి అరెస్టును కూడా ఎదుర్కొన్న అక్బర్ బాషా ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అవసరమైతే మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ, "కష్టకాలంలో కార్యకర్తకు



అండగా నిలవడం తెలుగుదేశం పార్టీ సంస్కారం. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త సంక్షేమం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు. అక్బర్ బాషా త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించిన ఆయన, కార్యకర్తల సంక్షేమం కోసం టీడీపీ నాయకు లు, ప్రజాప్రతినిధులు, దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు

# లోకేష్‌ను విమర్శిస్తే వైసిపి నాయకులకు పుట్టగతులు ఉండవు...

## చంద్రబాబు నాయుడు పై ఏది పడితే అది మాట్లాడటం వైసీపీ నాయకుల నోరా లేక డ్రైనేజా...
## గత ప్రభుత్వం యువతను మోసం చేసింది...యువతకు మేలు చేసింది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం ఒక్కటే..
## దేశం పార్టీ సీనియర్ నేత గాజుల ఖాదర్ భాష

**రాయచోటి పల్లె సాక్షి :** వైసిపి నాయకులు నోటి నుండి వస్తున్న మాటలు చూస్తే అది వారి నోరా లేక డ్రైనేజా.అని గాజుల ఖాదర్బాషా తీవ్రంగా దుయ్యబట్టారు.. శుక్రవారం నాడు మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వైసీపీ నాయకులకు రాష్ట్ర ప్రజలు పరీక్షల్లో జీరో మార్కులు వేసిన ఇంకా వారి తీరు మారలేదని గాజుల ఖాదర్ భాషా తెలిపారు యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసి జాబ్ క్యాలెండర్ల ద్వారాప్రతి ఏటా ఉద్యోగాలు రిలీజ్ చేస్తానని చెప్పి న గత ప్రభుత్వం కేవలం న్యూ ఇయర్ క్యాలెండర్ లురిలీజ్ చేసినారు తప్ప ఉద్యోగాలు భర్తీ చేసిన దాఖలాలు లేవు అని చెప్పారు కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుంటే అసూయ అక్కసుతో ధర్నా అనే నాటకాలతో ప్రజల దృష్టిని మరించాలని అనుకోవడం వారి అవివేకానికి నిదర్శనం అని తెలిపారు వారు చేసిన మోసం ప్రతి ఒక్క నిరుద్యోగ యువత తెలుసుకొని వైసిపి ప్రభుత్వానికి చమర గీతం పాడారని వారికి చంద్రబాబు నాయుడు గారిపై మరియు లోకేష్ బాబు గారి పై నమ్మకం ఉన్నదని లోకేష్ బాబు గారి ద్వారా తమ జీవిత ప్రమాణాలు మెరుగుపడతాయని నమ్మకం ప్రతి ఒక్క యువతలో ఉందని



తెలిపారు గత ప్రభుత్వంలో ఉద్యోగాలు కల్పించకపోతే కూటమి ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులకు జీవితాల్లో వెలుగులు నింపడం జరిగిందని తెలిపారు ఐదేళ్లు డీఎస్సీ ఇవ్వకుండా యువతను మోసం చేసిన గత ప్రభుత్వం ఇప్పుడు పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీపై ఫేక్ ప్రచారం నిర్వహించి వీధి నాటకాలు వేస్తున్నారని చెప్పారు ఉద్యోగాలు భర్తీ చేయని గత ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని చెప్పారు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడూ యువత భవిష్యత్తుపై శ్రద్ధ చూపించలేదని కేవలం ఆయనకు ఒక రాజకీయ లబ్ధి పొందడమే తెలుసునని ఘాటుగా తెలియజేశారు ఇలాంటి వీధి నాటకాలు ఆడుతున్న పార్టీకి శాశ్వతంగా ప్రజలు బహిష్కరించాలని చెప్పారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరిట బల ప్రదర్శన చేస్తున్నారని ప్రజలకు భయభ్రాంతులకు గురి చేసేలా బల ప్రదర్శన చేస్తున్నారని పరామర్శల పేరిట జగన్ చేసిన బల ప్రదర్శన వల్ల ఇప్పటికే ముగ్గురు చనిపోయారని దీనివల్ల ప్రజలకు ఏం సందేశం ఇస్తారని సూటిగా ప్రశ్నించారు ప్రతి నియోజకవర్గంలో శాంతి భద్రతల సమస్యను సృష్టిస్తూ మీటింగ్ అంటే మందు తాగి పిచ్చి అక్కడికి పంపి అమాయక ప్రజలతో గొడవలు దిగే విధంగా చేయడం దీనివల్ల ప్రజల్లో అభాసుపాలు కాక తప్పదని చెప్పారు ఈ సమావేశంలో లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు మదన తెలుగుదేశం పార్టీ 14వ వార్డు బూత్ ఇంచార్జ్ జయరామరెడ్డి తదితరులు పాల్గొన్నారు

పల్లె సాక్షి APTEL 2022 / 16169
శనివారం 08 ఆగస్టు, 2026

### తిరుపతి రూరల్, చంద్రగిరి మండలాల్లో శనివారం

# విద్యుత్ సరఫరా నిలిపివేత

**తిరుపతి జిల్లా /చంద్రగిరి ఆగస్టు7 ( పల్లె సాక్షి ప్రతినిధి) :** విద్యుత్ సరఫరా వ్యవస్థలో తలెత్తే సమస్యల నివారణతో పాటు మరమ్మత్తులు, నిర్వహణ పనులను మెరుగుపరిచేందుకు చంద్రగిరి మరియు తిరుపతి రూరల్ మండల పరిధిలో శనివారం ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఈఈ (ఎం) చిన్న రెడ్డప్ప తెలిపారు. ఈ నిర్వహణ పనుల ద్వారా విద్యుత్ సరఫరా మరింత నాణ్యంగా, అంతరాయాలు లేకుండా అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ తాత్కాలిక అసౌకర్యాన్ని గమనించి, విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### పాకాల ఊట్లవారిపల్లిలో శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి వారి

# 78వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు

**అంగరంగ వైభవంగా 4 వ రోజున జరుగుతున్నాయి.**

**తిరుపతి జిల్లా /పాకాల, ఆగస్టు7:(పల్లె సాక్షి ప్రతినిధి) :** శ్రీ వల్లి దేవసేన సుబ్రమణ్య స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చిన చిత్తూరు జిల్లా ఎస్పీ





త్రిషాద్ డుడి గారి దంపతులు. స్వామివారి దర్శనానికి వచ్చిన ఎస్పీ గారి దంపతులకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే పులివర్తి నాని ,ఆలయ అధికారులు అనంతరం స్వామి వారి దర్శనానికి వెళ్లి అనంతరం తీర్థ ప్రసాదాలు అందించిన ఆలయ అధికారులు.

### రైతుల భూ సమస్యల..

# పరిష్కరించాలి

**సిపిఐ మండలాధ్యక్షుడు అంజినప్ప**

**తంబలపల్లి/ములకలచెరువు ఆగస్టు07:(పల్లె సాక్షి ప్రతినిధి) :** మండలంలో తాసీల్దారు ఆఫీస్ ఎదుట దేవుల చెరువు రైతు ఎల్లప్ప పెద్దపాలెం గ్రామం రైతు బీ చంద్ర సోంపల్లి




గ్రామం మహిళ రైతు భూ సమస్యల పరిష్కరించమని గత ఏడు సంవత్సరాల నుంచి చెబుతున్నా పట్టించుకొనే పరిస్థితి లేదు శుక్రవారం అధికారుల ఎదుట రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.రైతుల పక్షాన ములకలచెరువు సిపిఐ మండల కార్యదర్శి అంజన్నప్పమాట్లాడుతూభారత కమ్యూనిస్టు పార్టీ మద్దతు తెలియజేస్తూ వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తామని నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ వీఆర్వోలను సస్పెండ్ చేయాలని అక్రమాలకు దోపిడీకి పాల్పడుతున్న విలేజ్ సర్వేలను తొలగించాలని కోరారు. సోంపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 1508 విస్తీర్ణం ఐదు ఎకరాల రెండు సెంట్ల భూమిని 1960 సంవత్సరములో డి పట్టా నమోదు చేశారు.ఏ ఎమ్ నెంబర్ తో సహా నమోదు కాబడిన డి పట్టా భూమి సర్వే చేసి హద్దులు చూపించమని 7 సంవత్సరాల నుంచి ఆఫీసు చుట్టూ తిరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆ రైతు ఆవేదనకు గురయ్యారు.పెద్దపాలెం గ్రామం అంగజాల వారి పల్లి బి చంద్ర అనే రైతు 19 92 సంవత్సరమున ఎల్సి ల్యాండ్ పట్టా మంజూరు చేసి ఉన్నారు ఎల్సి పట్టా ప్రకారం భూమి హద్దులు చూపించమని రికార్డులను నమోదు చేయమని ఎంత బతిమలాడినా మా రికార్డుల్లో నమోదు కాలేదని బి చంద్ర అతనికి ఆపోజిట్ రైతుకు సర్వేర్ కొమ్ముగాస్తు బి చంద్ర పైన దాడి చేయించడం రెవెన్యూ వారి నిర్లక్ష్యం కాదా అని భారత కమ్యూనిస్టు పార్టీగా అడుగుతున్నాం.గత ఎమ్మార్వో పోలీస్ ప్రొటెక్షన్ రాసిన పోలీస్ సిబ్బందిని ఎందుకు తీసుకపోలేదు ఆ గ్రామం విలేజ్ సర్వే వీఆర్వో బాధ్యత వహించాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తున్నాం. సోంపల్లి గ్రామం నందు సానేవారేపల్లి కాపురస్తుడైన ఎస్టీ గిరిజన బిడ్డ నాగరాజు 15 సంవత్సరాలు ఇల్లు నిర్మాణం చేసుకొని ఆ ఇంటిలో నివాసమున్న ఆ ఇంటికి పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయమని రెండు సంవత్సరాలుగా తిరుగుతున్న సోంపల్లి విఆర్ఓ పట్టించుకున్న పాపాన పోలేదని గిరిజనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారి పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనిపై ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.దేవుల చెరువు గ్రామం ఎర్రమ రెడ్డి గారి పల్లి కాపురస్తుడైన కట్ట ఎల్లప్ప ఆరు సంవత్సరాల నుంచి ఆఫీసు చుట్టూ తిరుగుతూ వారసత్వంగా పితరాజితమైన భూమి సర్వేనెంబర్ 854 విస్తీర్ణం రెండు ఎకరాల 10 సెంట్లు ఆన్లైన్ చేయమని పి జి ఆర్ ఎస్, నందు అర్జీలు పెట్టుకున్న పరిష్కరించలేదు. ఇందుకు మూలంగా ఎల్లప్ప అనే రైతు రిలే నిరాహార దీక్షకు కూర్చోవడం జరిగింది.రైతే రాజు దేశానికి ఆవెన్నుముక అనేటువంటి నినాదాలతో ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటూ పబ్బంగడుపుతున్నటువంటి కూటమి ప్రభుత్వం ఇలాంటి రైతులకు ఏదైనా జరిగితే బాధ్యత వహించాలని, రెవెన్యూ అధికారులు బాధ్యత వహించాలని ఈ రైతులకు ఆరోగ్యం పరిస్థితులు గాని నశించిన ఆత్మహత్యలకు ప్రయత్నించిన బాధ్యత రెవెన్యూ వారిదేనని జిల్లా పాలన అధికారి కలెక్టర్ గారి బాధ్యత వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీగా ప్రజా సంఘాల తరపున తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమములో జరగబోయేటువంటి రోజుల్లో ప్రజాసంఘాలన్ని ఏకం చేసి కార్మికులు శ్రామికులు కర్షకులు అందరినీ సమీకరించి ఆఫీస్ ముట్టడింపుకు కూడా ఎనకాడ బోమని కూటమి ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమములో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు రెడ్డప్ప,సిపిఐ సహాయ కార్యదర్శి నిజాంద్దీన్, ఎండపల్లి వెంకట రమణ నాయుడు, రైతు కూలీ సంఘం మద్దతు తెలిపారు.రమణమ్మ రెడ్డి లక్ష్మీదేవి అమ్మాజీ షేక్ భాను,షేక్ హసీనా ,భావాజి,భాష మరియు రైతులు పాల్గొన్నారు

# శక్తి టీం ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు

**మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, శక్తి యాప్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన**

**మాదకద్రవ్యాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలు, అత్యవసర సేవల వినియోగంపై పోలీసుల సూచనలు**

**తిరుపతి,ఆగస్టు7: (పల్లె సాక్షి ప్రత్యేక ప్రతినిధి) :** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ అదనపు ఎస్పీ శ్రీమతి శ్రీలత గారి ఆధ్వర్యంలో శక్తి టీం పోలీసులు గురువారం సాయంత్రం ఎస్.వి. ఆర్ట్స్ కళాశాల మరియు తుమ్మలగుంట పార్క్ గ్రౌండ్‌లో మహిళలు, విద్యార్థులు, క్రీడాకారులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో ఎలా వినియోగించుకోవాలో వివరించారు. అలాగే ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, మహిళలపై నేరాలు, మహిళల అక్రమ రవాణా, లోన్ యాప్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, అన్ని



రకాల సైబర్ నేరాలు, సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను నిర్లక్ష్యంగా పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాలు, గుర్తు తెలియని లింకులు, వీడియో కాల్స్‌కు స్పందించే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా తుమ్మలగుంట పార్క్ గ్రౌండ్‌లో క్రీడా విద్యార్థులకు ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సెల్‌ఫోన్ మరియు సోషల్ మీడియా అధిక వినియోగం వల్ల కలిగే నష్టాలు, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, మంచి స్నేహాలు, మంచి అలవాట్లు, సత్ప్రవర్తన ప్రాముఖ్యత, బాలల అశ్లీలత (Child Pornography) వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై అవగాహన కల్పించి, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్–112, శక్తి యాప్ మరియు ఇతర అత్యవసర టోల్‌ఫ్రీ సేవలను వినియోగించి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. మహిళల భద్రత, సైబర్ భద్రత, చట్టాల పట్ల అవగాహనతో బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించి సురక్షిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు పిలుపునిచ్చారు.

### జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో

### బడుగుల ఆశాజ్యోతి శ్రీ పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ

# జయంతి వేడుకలు

**మదనపల్లె జిల్లా కేంద్రం, ఆగష్టు7:(పల్లె సాక్షి జిల్లా ప్రతినిధి) :** మదనపల్లె జిల్లా పోలీస్ కార్యాలయం లో శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. ఈ వేడుకల్లో పాల్గొని మండల్ వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. బలహీన వర్గాల హక్కుల సాధన కోసం వర్మ చేసిన కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని, ఆయన చేసిన నిస్వార్థ సేవలను స్ఫూర్తిగా తీసుకుని ఆయా వర్గాల రక్షణ కోసం పోలీసు యంత్రాంగం అంతా అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం వెంకటాద్రి గారు ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐలు ఆదినారాయణ రెడ్డి, ఎరీషావలి, ఆర్ఎస్ఐ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పోలీసు సిబ్బంది మరియు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**బెల్లంకొండ ఆగస్టు 7,పల్లె సాక్షి, :** మండలంలోని పాపాయపాలెం- బెల్లంకొండ విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలోని అన్ని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఇన్చార్జి అధికారి శివకోటిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు .రెండో శని వారం సందర్భంగా సబ్ స్టేషన్లలో నిర్వహణ పనులు



చేపడుతున్న నేపథ్యంలో ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించారని కోరారు.

### ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో...

# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద పీఠ..

**మదనపల్లె పట్టణం, ఆగష్టు7: (పల్లె సాక్షి జిల్లా ప్రతినిధి) :** ప్రజా సమస్యలను వరిష్కరించేందుకు ప్రజల వద్దకే ప్రజా ప్రతినిధులు వెల్లి ప్రజల సమస్యలను తెలుసు కొని సమస్యలను పరి ష్కరించేందుకు ప్రజలకు ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం సులువైన వేదికగా అని ఎమ్మెల్యే షాజహాన్ భాష పేర్కొన్నారు.. శుక్రవారం



మదనపల్లి మున్సిపల్ పరిధిలోని 12,13 వార్డుల పరిధిలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి పర్యటించారు.. ఇంటింటా తిరుగుతూ కూటమి ప్రభుత్వ పాలన ఏర్పడి రెండున్నర ఏళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరిస్తూ, ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించే దిశగా అధికారులతో సమీక్షిస్తూ ముందుకు సాగారు.. వాటిల్లో నెలకొన్న డ్రైనేజీ , త్రాగునీటి , వీధిలైట్లు, పెన్షన్లు, హౌసింగ్ సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకుంటూ సంబంధిత అధికారులతో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు.. 12వ వార్డు ఇన్చార్జులు గిరీష్, చిన్న మహేష్, 13వ వార్డులో ఎస్ఏ మస్తాన్ దంపతులు ఎమ్మెల్యే వెంట ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండేళ్ల ప్రజా పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ సంతోషమైన పాలన పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు, వార్డులలో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణ పరిష్కరించే దిశగా ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతోందని అన్నారు.. ఎన్ వి ఆర్ లేఔట్ లో రోడ్డును ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో నాదేళ్ల విద్యాసాగర్, మల్లికార్జున్ నాయుడు, దొరస్వామి నాయుడు, దాదు, రమేష్ రెడ్డి, కమలామరి కృష్ణ, శ్రీరామ వినోద్, నవీన్ చౌదరి, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు

# పోరాటం కొనసాగుతుంది

**డి ఎస్ సి అక్రమాలపై రెండో రోజు కూడా కొనసాగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రిలే నిరాహార దీక్షలు**

**మదనపల్లె జిల్లా కేంద్రం, ఆగష్టు7:(పల్లె సాక్షి జిల్లా ప్రతినిధి) :** డీఎస్సీ--2025లో నియామకాలలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై స్వతంత్ర సంస్థ సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో మదనపల్లె పట్టణంలోని అవెన్యూ రోడ్డులో తారకరామ సర్కిల్ వద్ద గల పార్టీ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండో రోజూ కొనసాగాయి. ఈ దీక్షకు మాజీ శాసన సభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి గారు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్. నిసార్ అహమద్ మాట్లాడుతూ, క్రీడాకారుల శ్రమను, నిరుద్యోగ యువత ఆశలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమన్నారు. స్పోర్ట్స్ కోటా ఎంపికలపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వాస్తవాలను దాచిపెట్టకుండా సీబీఐతో నిష్పాక్షిక విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేస్తూ, యువతకు అండగా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఉంటుందని అన్నారు. డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ నియామకాల్లో పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తిన నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని ఆయన అన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును పణంగా పెట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. డి ఎస్ సి బాధితురాలు ఎస్ షర్మిల మాట్లాడుతూ తాను డి ఎస్ సి లో పాల్గొని బీ సి ఈ కోటాలో మంచి ర్యాంకు సాధించినప్పటికీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు హాజరైనప్పటికీ జరిగిన అక్రమాలవల్ల ఉద్యోగం రాలేదని




ఆవేదన వ్యక్తంచేశారు. తన కాల్ లెటర్ ను కూడా ప్రదర్శించారు. మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి మాట్లాడుతూ, నిజమైన క్రీడాకారులకు న్యాయం జరగాలంటే స్పోర్ట్స్ కోటా కింద జరిగిన అన్ని ఎంపికలను సమగ్రంగా పరిశీలించి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన అభ్యర్థుల హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమైతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యువజన, విద్యార్థి విభాగాల నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సంవత్సరాలుగా శ్రమిస్తున్న యువతను నిరాశకు గురిచేసే చర్యలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రెండవ రోజు రిలే నిరాహార దీక్షలకు పార్టీ నాయకులు, యువజన, విద్యార్థి విభాగాల ప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. సీబీఐ విచారణ చేపట్టాలని, మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్. రెడ్డి, పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్ కె ఇర్ఫాన్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హేమంత్ , వై ఎస్ ఆర్ సీపీ విద్యార్థి విభాగం నాయకులు పవన్ రాయల్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ గుదిటి చరణ్, రామసముద్రం మండల కన్వీనర్ కేశవ రెడ్డి, బాలాజీ , రాధా కృష్ణా రెడ్డి, లియాఖత్ అలీ ఖాన్, కోటూరు ఈశ్వర్, గ్రానైట్ మహేశ్, నూర్ మొహమ్మద్ ఖాన్, నాసీర్,ఫిరోజ్, పోతబోలు నాగరాజ , ఈశ్వర్ నాయక్, బయ్యా రెడ్డి, ఎన్ నవాజ్ అలీ ఖాన్, కొత్తపల్లి మహేశ్ , చెన్న కృష్ణ, నవీన్, అరుణ్ , బీరంగి రేవతి ,శారదా రెడ్డి, నాగమణి , మంజుల, ఫిరోజ్ నాయబ్, యూనస్ , నాగరాజ రెడ్డి, తాళే సుబ్రమణ్యం, షేక్ జబి, తాజ్ భాషా, ఆవుల సోమశేఖర్ రెడ్డి, ఆవుల విశ్వనాథ్, చీకలబైలు చంద్ర, చలపతి, సత్తార్, జైనుల్లా , ఫక్రుద్దీన్ , సమద్ , సాధిక్, మరియు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

## ముందస్తు ప్రాణాలికతో ఎల్ నినో ప్రభావానికి...

# అడ్డుకట్టు వేద్దాం

### హెచ్.మురువని గ్రామ రైతుల పొలాల్లో అవగాహన కార్యక్రమం

### ఆదోని డివిజన్ ఎ.డి.ఎ బాలవర్ధిరాజు, మండల వ్యవసాయధికారిని సుచరిత

**పెద్దకడబూరు ఆగష్టు 07(పల్లెసాక్షి):** పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవని గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం మండల వ్యవసాయధికారిణి సుచరిత ఆధ్వర్యం లో శుక్రవారం గ్రామ రైతులకు ఆదోని డివిజన్ ఎ.డి.ఎ.బాలవర్ధి రాజు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ రైతులకు తెలియజేస్తూ ఎల్లినో ప్రభావ నివారణ కార్యాచరణ ప్రణాళిక గురించి ఆదోని డివిజన్ ఏడిఏ బాలవర్ధి రాజు,మండల వ్యవసాయ అధికారిని సుచరిత రైతులకు వర్షాలు తక్కువగా ఉండడంతో ఆలసందలు, పెసలు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, రాగలు వంటి చిరుధాన్యాలని,పప్పు ధాన్యాలు పంటలను వేసుకొని రైతులు తమ పొలాలు ఖాళీగా ఉంచకుండా తదుపరి రబీలో సంసిద్ధం కావాల్సిందిగా గ్రామ రైతన్నలకు వారు తెలియజేశారు. ఇప్పుదున్న పత్తి,మిరప,ఉల్లి, పంట కీలక దశలో ఉన్నప్పుడు పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని వాడాలని వేరుశనగ వంటి పంటలలో వివిధ సమస్యలపై ప్రత్యేకంగా రైతులకు అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ ఇంచార్జ్ దుమ్ముల శివన్న, గ్రామ అధ్యక్షుడు చంటన్న, టిడిపి నాయకులు మూర్తి, నాగేష్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.





అదేవిధంగా వ్యవసాయ శాఖ సిబ్బంది నజ్రిన్,కిషన్, త్రివేణి, జడ్పీఎన్ఎఫ్ సిబ్బంది గోవిందు, అధిక సంఖ్యలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శిశువుకు పాలు ఇవ్వడంతో...

# క్యాన్సర్‌కు దూరం

**ఉయ్యాలవాడ, ఆగస్టు 7:(టుడే పల్లె సాక్షి)** పుట్టిన శిశువుకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా దోహదపడుతుందని హెల్త్ సూపర్వైజర్లు రామచంద్రుడు, దస్తగిరిలు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో ఒకటి, నాలుగవ అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాలలో అధిక పోషక విలువలు కలిగి ఉండడం ద్వారా శిశువులకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. శిశువు పుట్టిన ఒక గంటలోగా ముర్రుపాలు తాపించాలన్నారు. బిడ్డకు తప్పనిసరిగా రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో అందజేసే పౌష్టికాహారం కలిగిన పిండిని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కాశింబీ, ఫకూర్ బీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ముమ్మరంగా కొనసాగుతున్న...

# కూటమి ప్రభుత్వం రెండేళ్ల కార్యక్రమం

### సంక్షేమ- అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వానికే సాధ్యం

### టీడీపీ సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న

### చిన్నతుంబలం సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప

**పెద్దకడబూరు ఆగష్టు 07(పల్లెసాక్షి )** తెలుగుదేశం పార్టీ రెండేళ్లలో రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటికి అందించడం జరిగిందని పెద్దకడబూరు మండల పరిధిలోని ముచ్చిగిరి గ్రామంలో టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు,టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున ఆదేశాలతో మాజీ మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న,సొసైటీ చైర్మన్ - క్లస్టర్ కో ఇన్చార్జి కందనాతి నరసప్ప ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ప్రతి ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు,అలాగే "సూపర్ సిక్స్" పథకాల వివరాలను ప్రజలకు ఇంటింటికీ వెళ్లి వివరించారు.రాబోయే రోజులు మరిన్ని పథకాలును రాష్ట్ర ప్రజలుకు చేరేవిధంగా చర్యలు తీసుకుంటున్నారని గ్రామ ప్రజలుకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏసేపు,టీడీపీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్,ప్రతి ఇంటికి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలును వివరించారు.గవిగట్టు గ్రామంలో గ్రామ అధ్యక్షులు మునిస్వామి ఆధ్వర్యంలో డీలర్ కోసిగి హనుమంతు,మారే దాసప్ప,యు.ఈరన్న మారే బంగారయ్య,కుటమీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి గ్రామ రైతులు వివరించారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి నరసప్ప గ్రామ అధ్యక్షులు బెల్లం ఈరన్న,గ్రామ టీడీపీ నాయకులు, ఉసేని,రామకృష్ణ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: బి. కాలప్ప

**ఎమ్మిగనూరు ఆగస్టు 7 పల్లె సాక్షి :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు బి. కాలప్ప మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన అన్ని చేనేత పథకాలను అర్హులైన ప్రతి కార్మికునికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి చేనేత కార్మికునికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా చేనేత గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. 50 శాతం సబ్సిడీతో ముద్ర పథకం కింద రూ.2 లక్షల బ్యాంకు రుణాన్ని ప్రతి చేనేత కార్మికునికి అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవలి వర్షాల కారణంగా తడిసిపోయిన మగ్గాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, చేనేత గుర్తింపు కార్డులు కలిగిన ప్రతి కార్మికునికి రూ.5 లక్షల ప్రమాద బీమా, సహజ మరణం సంభవించినప్పుడు వారి కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా బి. కాలప్ప ప్రభుత్వాన్ని కోరారు.




## డీఎస్సీపై దుష్ప్రచారం మానాలి.. దమ్ముంటే

# ఆధారాలు చూపాలి..!

### గొడ్డలిపార్టీ నేత జగన్‌కు,టీడీపీ నేత బొగ్గుల తిక్కన్న కార్తికేయ సవాల్

**పెద్దకడబూరు ఆగష్టు 07 (పల్లెసాక్షి ):** మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్, ఎన్.ఆర్.ఆర్.రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి,ఎన్.ఆర్.కే.ఆర్.ఆదేశాల మేరకు మండల కేంద్రం పెద్దకడబూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ మండల నాయకులు బొగ్గుల తిక్కన్న కార్తికేయ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నియామకాలను అత్యంత పారదర్శకంగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించి సుమారు 16,900 మందికి పైగా ఉపాధ్యాయులకు ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు.డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని గొడ్డలి పార్టీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బహిరంగంగా సవాల్ విసిరినా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించకపోవడం వారి ఆరోపణలకు ఆధారాలు లేవనే విషయాన్ని రుజువు లేవని ఆయన వెల్లడించారు. జగన్ మోహన్‌రెడ్డికి నిజంగా ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని, అసత్య ప్రచారాలతో నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించవద్దని ఆయన సూచించారు.డీఎస్సీ నియామకాల అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదని, ఉద్యోగాలు సాధించిన వేలాది మంది నిరుద్యోగయువత,మనోభావాలతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలనే డిమాండ్‌కు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు. విద్యారంగంలో సంస్కరణలు, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల కల్పనలో నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.అదే విధంగా 'తల్లికి వందనం' డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్స్ వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తున్న ప్రభుత్వంపై అనవసర ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమన్నారు. డీఎస్సీ అంశంపై వైఎస్సార్సీపీ చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ డ్రామాలేనని విమర్శించారు.ఇప్పటికే ప్రజలు వైఎస్సార్సీకి తగిన తీర్పు ఇచ్చారని, రానున్న రోజుల్లో కూడా ఉద్యోగులు నిరుద్యోగులు రాష్ట్ర ప్రజలు అందరూ కలిసి గొడ్డలి పార్టీని ఆంధ్రప్రదేశ్ నుంచి తరిమివేస్తారన్నారు.



## మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి...

# సుడిగాలి పర్యటన

**బనగానపల్లె ఆగస్టు 7 పల్లె సాక్షి :** బనగానపల్లె పట్టణంలో బైపాస్ ను సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిని పర్యవేక్షించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బనగానపల్లె రింగ్ రోడ్ పై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జిల అభివృద్ధి పనులను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి ఎస్ఆర్బీసీ కెనాల్ పై బ్రిడ్జి పనులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని మంత్రి సూచన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానాన్ని రచించిన రవ్వలకొండ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి రవ్వలకొండ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత రవ్వల కొండకు రహదారి మార్గం రూపకల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం బనగానపల్లె ఆర్డీవో కార్యాలయ పనులను పర్యవేక్షించి, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించిన మంత్రి జుర్రేరు వాగు ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# పంటలను కాపాడుకోవాలి

**ఉయ్యాలవాడ, ఆగస్టు 7:( టుడే పల్లె సాక్షి) :** వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొని పంటలను ఎలా కాపాడుకోవాలనే అంశంపై రైతులకు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి



సూచనలు చేశారు. శుక్రవారం మండలంలోని మాయలూరు, తుడుమలదిన్నె గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటికే సాగుచేసిన మొక్కజొన్న, పత్తి, మినుము, తదితర వర్షాదార పంటలు ఎల్ నినో ప్రభావం వల్ల ఎదుగుదల లేక దెబ్బతింటున్నాయన్నారు. బెట్టు పరిస్థితుల నుండి పంటను కాపాడుకునేందుకు 19:19:19, పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని పైరుపై పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన భావితరాలకు బంగారు బాట..

### జలవాడి గ్రామ అంగన్వాడీ కేంద్రలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు..

**పెద్దకడబూరు ఆగష్టు 07 :(పల్లెసాక్షి) :** తల్లిపాలే శిశువుకు ఆరోగ్యవంతమైన భావితరాల - నిర్మాణానికి తల్లిపాలే బంగారు బాట అని ఐసీడీఎస్ సూపర్వైజర్ వి మహాదేవి,ఆదేశాలుతో ఏఎన్ఎం మేరీ,ఎంఎల్ హెచ్పీ ప్రీతి పేర్కొన్నారు.పెద్దకడబూరు మండలంలోని జలవాడి గ్రామ అంగన్వాడీ కేంద్రం- 1,నందు శుక్రవారం అంగన్వాడీ టీచర్ లు జి.రేణుక, కే.ఉసెనమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 01 నుంచి 07 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదల,తల్లుల ఆరోగ్య సంరక్షణలో తల్లిపాల ప్రాధాన్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు.శిశువు జన్మించిన మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించడం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు.పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు (కొలస్ట్రం) శిశువుకు తొలి టీకాలా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంచుతాయని పేర్కొన్నారు.మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే అందించాలని, అనంతరం తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని సూచించారు.తల్లిపాలు శిశువుకు అవసరమైన అన్ని పోషకాలను సహజసిద్ధంగా అందించడంతో పాటు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయని, అనేక అనారోగ్య సమస్యల నుంచి రక్షణ కల్పిస్తాయని తెలిపారు.తల్లులకు కూడా ప్రసవానంతర ఆరోగ్య పునరుద్ధరణలో తల్లిపాలు ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. తల్లిపాల ప్రాధాన్యంపై కుటుంబ సభ్యులు, సమాజం ప్రతి తల్లిని ప్రోత్సహించాలని,ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయలు యం.సువార్తమ్మ,యు. ప్రద్మావతి,ఆశా కార్యకర్తలు, వి.రోజమని,యం. జయమ్మ, గర్భిణులు, బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.



EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com